


# నవభూమి

తెలంగాణ అనుబంధం

14 నవంబర్,2024 గురువారం పేజీలు:8


www.epaper.navabhoomi.in


## గ్రూప్-3 పరీక్ష కొరకు పూర్తి స్థాయిలో

# ఏర్పాట్లు చేయాలి

❑ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి





**ఆసిఫాబాద్ నవంబర్ 13,నవభూమి న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్ష కొరకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి కమిషన్ కార్యదర్శి, సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎస్.పి.లు, ప్రాంతీయ సమన్వయకర్తలతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న గ్రూప్ 3 పరీక్షకు 5 లక్షల 30 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందులో భాగంగా 1 వేయి 401 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పరీక్ష కేంద్రాలలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షల కొరకు జిల్లాలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని, 18 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 4 వేల 471 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది నియామకం, పరీక్ష కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు ఇతర అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలింపు కొరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపరింటెండెంట్ తప్ప వేరే ఎవరికీ మొబైల్ అనుమతి లేదని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కొరకు సమయానుసారంగా బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త లక్ష్మీనరసింహ, సహాయ సమన్వయకర్త రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కులగనన

# దేశవ్యాప్తంగా జరపాలి

❑ ఎన్నికల హామీలను అమలు చేయాలి

❑ కురవి మండల మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**కురవి నవంబర్ 13 నవభూమి:** స్వతంత్ర అనంతరం నుండి దేశంలో కుల గణన జరగక వెనుకబడిన కులాలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటు గురవుతున్నారని వారికి రాజ్యాంగబద్ధంగా అందించే సంక్షేమ పథకాలు అందక పేదరికంలో కూరకపోతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిపిఎం కురవి మండల ఎనిమిదవ మహాసభలు రాజోలు గ్రామంలో జరిగాయి. ఈ మహాసభ కు అధ్యక్ష వర్గంగా జక్కుల మల్లయ్య, మాలోత్ కిషన్, కొమ్ము మంజుల వ్యవహరించారు. మహాసభకు ముందు మహాసభల ప్రారంభ సూచకగా పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ సభ్యులు కొంపెల్లి వీరయ్య ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మహారాష్ట్ర జార?ండ్ రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలలో దేశ ప్రధాని మోడీ హెూంమంత్రి అమిత్ షా అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్మ శర్మలు అనేక ప్రసంగాలలో విద్వేషకు ప్రసంగాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని వారన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి చేసిన అభివృద్ధిని చెప్పుకోవాలి తప్ప విద్వేషపు ప్రసంగాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు మంచిది కాదన్నారు. అదేవిధంగా దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల గురించి ప్రభుత్వం దగ్గర సరైన సమాచారం లేదు వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి తగిన ప్రాతిపదిగా ఉండడం లేదు అందుకే సిపిఎం పార్టీగా దేశవ్యాప్తంగా కులగనన చేపట్టి వెనుకబడిన తరగతుల సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అందులో వెనుకబడిపోయిన వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాంఅన్నారు. బిజెపి ప్రభుత్వం పదేపదే కుల మతాలను రాజకీయాల కోసం వాడుకుంటున్నప్పటికీ వెనకబడిన కులాల అభివృద్ధి గురించి చిత్తశుద్ధి కనపరచడం లేదని అందుకే కులగనణ



చేపట్టడానికి వెనకాడుతున్నదన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతన్నకి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతు భరోసాను వెంటనే రైతులకు అందజేయాలని కోరారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఇళ్ల నిర్మాణానికి అర్హులకు ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, పది లక్షల రూపాయలు కేంద్రం ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ పెంచి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలను పెంచకుండా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి ధాన్యాన్ని ఆరపోసి ఉన్న మాచర్ పేరుతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. అలాగే రైస్ మిల్లుల వద్ద మూడు నుండి నాలుగు కిలోల ధాన్యాన్ని కటింగ్ చేసే పద్ధతిని మానుకోవాలని లేనిపక్షంలో సిపిఎం ఉద్యమాల నిర్వహిస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, శెట్టి వెంకన్న , మండల కార్యదర్శి మలేడి కోటయ్య,నల్లపు సుధాకర్, పిట్టల వెంకన్న, ఎస్కే మాల్సూర్, నాళం వెంకన్న, రాయల మనోహర్, గొల్లపల్లి బిక్షపతి, ఆమెడ నాగయ్య, కృష్ణ, బస్వ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## 3 దశాబ్దాల తర్వాత

# అయినవాళ్ల చెంతకు

**కరీంనగర్-నవభూమిబ్యూరో**

పన్నెండేళ్ల వయసులో తప్పిపోయిన ఓ వ్యక్తి 28 ఏళ్ల తర్వాత 40 ఏళ్ల వయసులో భార్య, కుమారుడితో కలిసి స్వగ్రామంలోని ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు సంతోషపడుతున్నారు.

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన కచ్చు బక్కవ్వ, బక్కయ్య దంపతులకు కొమురయ్య, కొమురవ్వ, మల్లయ్య సంతానం. 28 ఏళ్ల కిందట బక్కవ్వ పిండిగిర్ని వద్ద ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడటంతో వరంగల్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆ సమయంలో బయటకు వెళ్లిన అతడి (అప్పుడు వయసు 12 ఏళ్లు) దారి తప్పిపోయాడు. మల్లయ్య కోసం వెదికినా ఆచూకీ లభించలేదు. అక్కడే కూలీ పని చేసేవాడు. నరసింహ అనే వ్యక్తి పూల దుకాణంలో పని చేస్తుండగా మల్లయ్యకు ఆయన సోదరి లక్ష్మిని ఇచ్చి వివాహం జరిపించారు.

**కుటుంబాన్ని కలిపిన కొచ్చగట్టు మల్లికార్జునస్వామి**

వెంకటాయపల్లి పక్క గ్రామమైన కాచిరెడ్డిపల్లిలో కొచ్చగట్టు మల్లికార్జునస్వామి వద్దకు చిన్నప్పుడు వెళ్లినట్లు



గుర్తుకొచ్చిన మల్లయ్య భార్య, కుమారుడితో కలిసి వారం రోజుల కిందట వచ్చారు. అనంతరం వెంకటాయపల్లిలో ఆరా తీయడంతో కుటుంబ సభ్యుల జాడ తెలిసింది. మల్లయ్య తండ్రి బక్కయ్య తొమ్మిదేళ్ల కిందట చనిపోగా సోదరి కొమురవ్వ, సోదరుడు కొమురయ్యలు మల్లయ్యను దగ్గరకు తీసుకొని సంతోషపడ్డారు.


**క్షుద్ర పూజలు,మూఢ నమ్మకాలను నమ్మవద్దు 4**

# బైక్ ప్రమాదంలో నేషనల్ హైవేపై డాక్టర్‌కు తీవ్ర గాయాలు



**మహబూబాబాద్ నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు (సి) గ్రామ శివారు గుజిలితండా వద్ద నేషనల్ హైవేపై జరిగిన బైక్ ప్రమాదంలో అర్ఎంపి డాక్టర్ నూనావత్ క్రిష్ణా తీవ్ర గాయాలపాలయ్యారు. వివరాల ప్రకారం, నూనావత్ క్రిష్ణా బైక్‌పై వెళ్ళిపోయినప్పుడు, అదుపుతప్పి ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే అంబులెన్స్‌లో మహబూబాబాద్ హాస్పిటల్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

# పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని వినతి



**రామకృష్ణాపూర్ నవంబర్ 13 నవభూమి-** పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రాజుకు సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆ సంఘం అధ్యక్షుడు,న్యాయవాది రాజలింగు మోతె మాట్లాడుతూ 25వేల పైచిలుకు ఓటర్లు ఉన్న మున్సిపాలిటీలో కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడం వలన ఈ ప్రాంత ప్రజల ప్రజాఆరోగ్యం ప్రశ్నార్ధకంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ,ఈ ప్రాంతంలో ఆచరణలో లేదన్నారు.అత్యవసర పరిస్థితులలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఈ ప్రాంత ప్రజలు కార్పోరేట్ ఆసుపత్రుల దోపిడికి గురికాకుండా ఉండడాలంటే మున్సిపాలిటీలో ప్రభుత్వ దవాఖానాను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు వేల్పుల వెంకటస్వామి, వలస శ్రీనివాస్ పాల్గొన్నారు.

# క్రీడాకారిణికి ఆర్థికసాయం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 13 నవభూమి** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో నివాసముండే పులిశెట్టి శృతి కర్రసాము లో జాతీయ స్థాయిలో మలేషియా లో జరిగిన పోటీలలో మొదటి స్థానం తో ప్రపంచ కప్ కు సెలెక్ట్ అయ్యింది.వాల్లది పేద కుటుంబం కావడంతో వెళ్ళలేక పోయింది.ప్రస్తుతం పంజాబ్ లో ఎన్ఐఎస్ కోచింగ్ కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ తెలుసుకోని ఆ క్రీడాకారిణి కి 25000 రూ ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సట్ల మహేందర్,అధ్యక్షులు కాయం తిరుపతి,కోశాధికారి తూముల సురేష్,సభ్యులు బి భూమేష్,జె శ్రీనివాస్,సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు: కీలక ఆదేశాలు

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి
- అన్ని విభాగాలలో ఆర్ఓఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలి
- జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం
- ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి
- ఎస్సీ ఎస్టీ కేసులను 15 రోజుల్లో పరిష్కరించి నివేదిక అందజేయాలి
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య







**మహబూబాబాద్ టౌన్ నవంబర్13 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన అధికారులను 15 రోజుల్లో కేసులను పరిష్కరించి, నివేదికను కమిషన్ కు అందజేయాలని ఆదేశించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, డీఆర్‌డీవో, ట్రైబల్ వెల్ఫేర్, వైద్య, విద్యాశాఖలు సహా పలు శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సమావేశానికి విచ్చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మొక్కను అందజేసి సత్కరించారు. సమావేశంలో ముందుగా ప్రజాకవి కాళోజి నారాయణరావు వర్థంతి సందర్భంగా, కాళోజి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలు జల్లుతూ అంజలి ఘటించారు.

**సమస్యలపై సమీక్ష:** జిల్లాలో నమోదైన అట్రాసిటీ కేసుల పురోగతిని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఇతర అధికారులతో చర్చించారు. కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, బాధితులకు పరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొన్నారు.

**సివిల్ రైట్స్ డే ఆవశ్యకత:**

సివిల్ రైట్స్ డే నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలను తహసీల్దార్, ఎస్సై స్థాయిలో రూపొందించాలని, గ్రామాల స్థాయిలో సివిల్ రైట్స్ డే కు అన్ని కులాల ప్రజలను హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో భూ సమస్యలు, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

**అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు:**

జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధం అవ్వడానికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

భూమి సమస్యలు, అట్రాసిటీ కేసులపై చట్ట ప్రకారం త్వరితగతిన పరిష్కారం సాధించేందుకు చర్యలు తీసుకోవాలని, బాధితుల సమస్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఎస్సీ ఎస్టీల సమస్యలను కమిషన్ ద్వారా ఎల్లప్పుడూ పరిష్కరించేందుకు అండగా ఉంటామని బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తొర్రూరు ఆర్డీవో గణేష్, మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి. సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి. అశోక్ కుమార్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి హెచ్ ఓ మరియన్న, సి పి ఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డి పి ఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు

# కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** గత సంవత్సరం నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయింది. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వడ్ల లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్లో కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అదిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫ్లమైంది.

## కార్తీక మాసం పెద్ద జాతర సందర్భంగా స్వామివారి ఆలయంలో తులసి కళ్యాణం





**వికారాబాద్ నవంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి–** శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో బుధవారం కార్తీక మాసం పెద్ద జాతర సందర్భంగా స్వామి వారి ఆలయం లో తులసి కల్యాణం ఆలయ ధర్మకర్త ఎన్.పద్మనాభం ద్వారా తెలిపారు ఈ సందర్భంగా ఆలయ పూజారులు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం వికారాబాద్ జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన దేవాలయంగా మారుమోగుతుంది వికారాబాద్ జిల్లా నే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం అంటే గుర్తుంచుకునేవారు లేరు ఇక్కడ ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు నిత్య పూజలు జరుపుకుంటారు ఈ ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు జరిపితే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి దేవాలయం ఇతర దేవాలయాలు అనేకంగా ఉన్నాయి వికారాబాద్ పట్టణ వాసుల కాకుండా తాండూర్ కొడంగల్ చేవెళ్ల హైదరాబాద్ వాసులతోపాటు కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ప్రతినిత్యం వస్తుంటారు బుధవారం తులసి కళ్యాణోత్సవంలో ఆలయ ప్రత్యేక అధికారి నరేందర్ సుకుమార్ వికారాబాద్ ప్రాంత ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ నాయకుడు డి శంకర్ మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ ఉద్యమ నాయకుడు డి శంకర్ మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన – లితెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి .నిరంజన్ 1969 తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన ఉద్యమ నాయకుడు డి.శంకర్ నిన్న పరమపదించడం తీవ్రమైన మనస్థాపానికి గురిచేసిందన్నారు. ఆయన తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఆయన మరణం తెలంగాణకు, ఉద్యమకారులకు తీరని లోటు. ఆయన జాతీయ నాయకులు క్రీస్తుశేషులు శరద్ యాదవ్ కు అత్యంత సన్నిహితులు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆయన కుటుంబానికి ఈ లోటును తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు.

## కుటుంబ సభ్యుల పరామర్శ

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి–** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని పోలీసులు ఈరోజు ఉదయం అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంగా.. లిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ లి ఈరోజు మధ్యాహ్నం 3:30 గంటలకు జూబ్లీహిల్స్ లోని నరేందర్ రెడ్డి నివాసానికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.

# సర్వే ప్రక్రియలో ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేయాలి

■ **జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ నవంబర్ 13, నవభూమి న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో జిల్లాలోని ప్రతి కుటుంబం వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని దహేగాం మండలం బిబ్రా గ్రామపంచాయతీలో కొనసాగుతున్న కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే తీరును కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, దహేగాం మండల తహసిల్దార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలో పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. నిర్దేశించిన ఫారంలో ప్రతి అంశాన్ని ప్రజల వద్ద నుండి తప్పనిసరిగా సేకరించాలని, అందుబాటులో లేని వారి ఇంటికి మరొకసారి తప్పనిసరిగా వెళ్లాలని, ఒక్క కుటుంబం కూడా మినహాయింపు కాకూడదని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, సర్వే లక్ష్యాన్ని సాధించవలసిన బాధ్యత ఎన్యుమరేటర్లపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా

# రైతులకు మద్దతు ధర చెల్లింపు

■ **జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**







**ఆసిఫాబాద్ నవంబర్ 13, నవభూమి న్యూస్ :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని దహేగాం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కనీస మద్దతు ధర అందించి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, గన్ని సంచులు, టార్పాలిలను అందుబాటులో ఉంచడం జరిగిందని, తేమ, తూకం యంత్రాలు, ఇతర అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, సామాగ్రి, పారిశుధ్య పనులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎమ్మెల్యేని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

## 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు ఆహ్వానం



**భీమారం నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో నవంబర్ 19 తారీకున జరిగే 71వ అఖిల భారత సహకార వారోత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని ఈరోజు జైపూర్ మండలం ఇందారం గ్రామంలో చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు. కార్యక్రమం లో పొన్నం యాదవ్ ఫయాజ్,బండారి సత్యనారాయణ, రాజేష్ యాదవ్,వెంకటేష్ పాల్గొన్నారు

# నవాబుపేట్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాథోడ్ గీత సింగ్: నియామక పత్రాలు అందజేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**వికారాబాద్ నవంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గం: నవబుపేట్ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం జరిగింది ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, నవాబుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా రాథోడ్ గీత సింగ్ గారు మరియు వైస్ చైర్మన్ గా మాలీసు బల్వంత్ రెడ్డిలి %జూ%నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ గీత సింగ్ మరియు పాలక మండలి సభ్యులు బుధవారం ఆయన స్వగ్రామంచించల్ పేట్ నియామక పత్రాలు శాసనసభ్యులు కాలే యాదయ్య అందజేశారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రాథోడ్ గీత సింగ్ మాట్లాడుతూ నవాబుపేట్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య కి హృదయపూర్వక ధన్యవాదాలు, మున్ముందు పార్టీ అభివృద్ధికి మరియు మార్కెట్ అభివృద్ధికి, ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచనల మేరకు కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు





# క్షుద్ర పూజలు,మూఢ నమ్మకాలను నమ్మవద్దు

- కాటారం సబ్ డివిజన్ లోని గ్రామాల ప్రజలకు కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి సూచన




**కాటారం,నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** ఇటీవల గత కొంత కాలంగా కాటారం సబ్ డివిజన్ లోని కొన్ని గ్రామాల్లో గల ప్రతి మూడు రోడ్ల కూడళ్ళలో రాత్రి సమయాల్లో ముగ్గులువేసి పసుపు,కుంకుమలు కలిపిన అన్నం ముద్దలు, నల్లకోడి, ఏదుకోడి,కోడిగుడ్లు, నిమ్మకాయలు, వండిన మాంసం లాంటి వస్తువులను పెడుతూ అమాయక ప్రజలను భయాందోలనలకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తులపైన కఠిన మైన చర్యలు తీసుకుంటామని సూచించారు.అంతే కాక అనారోగ్యంతో ఉన్న ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మించి,వారికి క్షుద్ర పూజలు చేసి వారి అనారోగ్యాన్ని గాని, ఆర్థిక,మానసిక బాధలను దూరం చేస్తామని అమాయక ప్రజలకు మాయమాటలు చెపుతున్నారని అన్నారు.సులభంగా డబ్బులు సంపాదించే ఆలోచనతో కొందరు వ్యక్తులు గ్రామాల్లో క్షుద్ర పూజలు చేస్తున్నట్టుగా అక్రమ జీవనోపాధిని ఎంచుకొని వారి పబ్బం గడుపుకుంటూ గ్రామాల్లోని అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వేధిస్తున్నారని సమాచారం ఉందని అలాంటి వ్యక్తులను నమ్మి,వారి మాయ మాటలకూ మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి వ్యక్తుల గురించి సరైన సాక్ష్యాదారాలతో పోలీసులకు పిర్యాదు చేసినట్లైతే వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.అంతేకాక అలాంటి వారిని ప్రోత్సహించుతున్న లేదా అనుసరించుతున్న వ్యక్తుల పైన కుడా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల మహదేవపూర్ మండలం లో జరిగిన రెండు క్షుద్ర పూజలకు సంబందించిన సంఘటనల్లో నిందితులపై కేసులు నమోదుచేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నాము అని తెలిపినారు.ప్రజలందరూ కూడా శాస్త్రీయమైన ఆలోచనలతో ఉండాలని ఏమైన శారీరక మానసిక పరమైన అనారోగ్య సమస్యలు ఉంటే దైర్యంగా దగ్గర్లోని ఆసుపత్రిలో చూపించు కోవాలని,ఒకవేళ అక్కడ తగ్గకపోతే పెద్ద స్థాయి ఆసుపత్రిలో మాత్రమే చూపించు కోవాలని,అలాకాక ప్రజలు క్షుద్ర పూజల కొరకు క్షుద్ర పూజారులను సంప్రదించవద్దు అని,వారి వల్ల ఎలాంటి అనారోగ్యాలు తగ్గవని,పైగా అలాంటి వారి మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోయి,శారీరకంగా అనారోగ్యాన్ని పెంచుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి సూచించారు.

# రూ.11 కోట్ల 36 లక్షలకు రైస్‌మిల్ వేలం

- పెద్దపల్లికి చెందిన తాటి శివరాములు కైవసం





**నర్సాపూర్ నవభూమి:** సీతారామాంజనేయ రైస్ మిల్ వేలంను బుధవారం కొల్చారం మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆర్డీఓ మైపాల్ నేతృత్వంలో జరిగిన వేలం పాటను నిర్వహించగా పెద్దపల్లికి చెందిన తాటిపల్లి శివరాములు వరిగుంతం శ్రీధర్ గుప్తా రైస్ మిల్లును 11 కోట్ల 36 లక్షలకు కైవసం చేసుకున్నాడని తహసిల్దార్ గఫార్ మీయా వెల్లడించారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం స్థిరాస్తి 1 లో గల 3 ఎకరాల 20.75 గుంటలు విస్తీర్ణం ను కోటి 76 లక్షలు, రెండవ స్థిరాస్తీ 5 ఎకరాల 08 న్నర గుంటల విస్తీర్ణంతోపాటు నిర్మాణంలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ రైస్ మిల్లు ను 9 కోట్ల 60 లక్షలకు కాగా మొత్తం రెండింటిని కలిపి 11 కోట్ల 36 లక్షల కు వేలం పాటలు కైవసం చేసుకున్నాడు. నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడి శ్రీధర్ గుప్తా సివిల్ సప్లై శాఖకు చెల్లించాల్సిన బకాయిల కింద శ్రీధర్ గుప్తకు చెందిన వ్యవసాయెతర భూములు నూతనంగా నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లు ను ఆర్ ఆర్ యాక్ట్ కింద సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మూడుసార్లు వేలం వేసిన ఎవరు ముందుకు రాకపోవడంతో వాయిదా పడగా నాలుగవసారి నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ సమక్షంలో వేలంపాట నిర్వహించగా పెద్దపల్లికి చెందిన తాటి శివరాములు రెండు స్థిరాస్తులను కలిపి 11 కోట్ల 36 లక్షలకు దక్కించుకున్నారు. ఇందులో 25% రెండు రోజుల్లో డబ్బును జమ చేయాల్సి ఉంటుందన్నారు. మిగతా 75% డబ్బును నెల వరకు చెల్లించి కైవసం చేసుకున్న సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వేలంపాటలో ఎస్సై మహమ్మద్ గౌస్, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్,సీనియర్ అసిస్టెంట్ నాగరాజ్, ఆర్ ఐ ప్రభాకర్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సంతోష్, శ్రీధర్ గుప్తా, వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో వాటర్ వర్క్స్ అధికారులు గ్రేటర్ కమిటీ,విల్లాలకు మంచినీటిని సరఫరా

- ప్రజలకు మాత్రం మంచినీటి సరఫరా చేయడంలో వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యం
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వాటర్ వర్క్స్ అధికారులు కమర్షియల్ ఓకే, ప్రజలకు మంచినీళ్ళు నో: వాటర్ వర్క్స్ అధికారుల సమాధానం,



**కుత్బుల్లాపూర్ నవంబర్ 13: (నవభూమి ప్రతినిధి )** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్ర మోహన్ ను కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచి నీళ్లకు సంబందించిన అనేక సమస్యలను వివరించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సమస్యల పై అనేక సార్లు పిర్యాదు చేసిన సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక అవకతవకలు జరుగుతున్నాయి అని పేద ప్రజలకు, వికర్ సెక్షన్ ఒక విదంగా, విల్లాలు, గ్రేటర్ కమ్యూనిటీకి ఒక విధంగా వాటర్ సప్లై జరుగుతుంది అని గుర్తుచేశారు. పేద ప్రజలు ఎక్కువగా వున్నా ప్రాంతాలలో నీళ్ల వినియోగం ఎక్కువ ఉంటుంది. అదే ధనికులు వుండే ప్రాంతాలలో నీళ్ల వినియోగం తక్కువగా ఉంటుంది అని అన్నారు. కానీ ఇక్కడ వాటర్ బోర్డు వారు ధనవంతులకు ఎక్కువ పేద ప్రజలకు తక్కువ నీళ్ల సప్లై చేస్తున్నారు అని ఏదేవ్వా చేశారు. నేను ఒక ఉదాహరణ చెపుతాను నిజాంపేట్ 33 వ డివిజన్ మదర్ తెరిసా విగ్రహం నుండి దాదాపు విజయ్ టింబర్ విల్ల వరకు ప్రతి సారి ఐదు గంటలు నీళ్ల సప్లై వస్తుంది అని అంటే దేనికి సాంకేతం అని ప్రశ్నిచ్చారు.

# కలెక్టర్‌పై దాడి సరైన పద్ధతి కాదు

## ఇది కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ కుట్ర

## కాంగ్రెస్ పార్టీ మోమిన్ పేట మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు



**వికారాబాద్ రూరల్ నవంబర్ 13 నవభూమి ప్రతినిధి–** వికారాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ఫార్మా కంపెనీ ఏర్పాటుకై భూమి సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రసిక్ జైన్ మరో అధికారి వెంకట్ రెడ్డి దాడికి పాల్పడింది కచ్చితంగా బి ఆర్ఎస్ నాయకుల కుట్ర అని రైతులకు దాడి చేసే ధైర్యం లేదని మోమిన్ పేట కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు పేర్కొన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడటం వికారాబాద్ జిల్లా అభివృద్ధిని అడ్డుకొని ప్రభుత్వం పై బురద చల్లె కార్యక్రమం బి ఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ కార్యకర్తలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు వికారాబాద్ జిల్లా అభివృద్ధిని అడ్డుకునే శక్తి ఏ నాయకులకు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాను శష్యా శ్యామలంగా ఇడ్లీ శుభాకాంక్షలు మన్నెగూడ వద్ద రాడార్ కేంద్రం కొడంగల్ లో ఫార్మా కంపెనీ వికారాబాద్ నియోజకవర్గంలో సిల్క్ డెవలప్మెంట్ కంపెనీలు ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిస్థితి నిరుద్యోగ సమస్య తీర్చాలని ఉన్నది రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు జిల్లా అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం బి ఆర్ యస్ బిజెపి లు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని ఆయన హెచ్చరించారు ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి సహకారం చేసి దళాలు సూచనలు ఇవ్వాలని ఇలాంటి దాడులు పాల్పడకుండా ప్రభుత్వం కట్టి చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు ఇప్పటికైనా బి ఆర్ఎస్ నాయకులు దాడులు ఆపి ప్రభుత్వానికి సహకారం అందించాలని ఆయన చూపించారు

# సీఎం సహాయనిధి చెక్కుల అందజేత




**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి గ్రామానికి చెందిన కొమ్ముల నర్సాగౌడ్ తండ్రి అంజా గౌడ్ 48000 వేల రూపాయల, గల్ల మంజుల భర్త శంకర్ గౌడ్ 18000 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను మెరుగైన వైద్యం కోసం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాల తరపున మాజీ ఎంపిటిసి భాగ్యలక్ష్మి సిద్ది రాములు, బిఆర్ఎస్ నాయకులు గౌరీ శంకర్, సురేశ్ గౌడ్, నరేష్ గౌడ్ లకు అందజేశారు. .

# విలేకరులపై దాడికి ప్రయత్నం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి: ఎర్ర యాకన్న

**కుత్బుల్లాపూర్ –నవంబర్ 14:(నవభూమి ప్రతినిధి)** పేపర్లో వార్తలు రాస్తే ఇంటి వద్దకు వచ్చి బెదిరింపులకు పాల్పడుతున్న భూకబేదారులపై చర్యలు తీసుకోవాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర యాకన్నా డిమాం చేశారు. మంగళవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరసింహకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నేటి సమాజంలో విలేకరులు భూ కబ్జాదారుల గురించి పేపర్లో వార్తలు రాయడంతో విలేకరుల ఇంటిపైకి దాడికి వ్యక్తం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎర్ర యాకన్న ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే సీనియర్ జర్నలిస్టులు భూమి శ్రీనివాస్ రెడ్డి, మాదిగ జర్నలిస్టు పురం జాతీయ నాయకులు డప్పు రామస్వామి, పలువురు పాల్గొన్నారు

# అసైన్ భూమిని అమ్మిన మరో వ్యక్తికి షోకాజ్ నోటీస్

- అయినవోలు ఊర్లో నివాసం ఉంటున్నట్లు గుర్తింపు
- నోటీసులు అందించేందుకు అయినవోలు మల్లన్న స్వామి దేవాలయానికి వెళ్లిన తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది
- మల్లన్న స్వామి టెంపుల్‌లో ఉద్యోగం
- నోటీసు తీసుకునేందుకు నిరాకరణ!
- గుడి గోడపై నోటీసులు అంటించాలని రెవెన్యూ సిబ్బందికి హితవు
- గోడలపై నోటీసును అంటించిన రెవెన్యూ సిబ్బంది
- 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని సూచన.








**కురవి నవంబర్ 13 నవభూమి:** కురవి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 747 భూమి క్రయవిక్రయాలు జరిగినట్లు కురవి తహసిల్దార్ కార్యాలయం గుర్తించినట్లు అందుకు అసైన్డ్ భూమి మహిళా యజమాని కొత్తపల్లి నాగరేఖ నివాసం ఉంటున్న చోట అయినవోలులో ఆమె భర్త తిరుమలేష్ కు బుధవారం నోటీసులు అందజేసినట్లు ఆర్ ఐ నెల్లూరు రవికుమార్ తెలిపారు. ఈ ఘటనలో కురవి గ్రామస్తులైన ఇద్దరు రైతులకు అసైన్డ్ భూముల చట్టం ప్రకారం రైతులకు ఇది వరకే నోటీసులు అందించామని మరో వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో అయినవోలు మల్లన్న స్వామి దేవాలయంలో భూ యజమాని కొత్తపల్లి నాగరేఖ ఆమె భర్త తిరుమలేష్ ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతు అక్కడే నివాసం ఉన్నారని తెలుసుకొని బుధవారం కురవి రెవెన్యూ సిబ్బంది అయినవోలు గ్రామానికి చేరుకుని సర్వే నంబర్ 747 సంబంధించిన నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించారు.. అందుకు తిరుమలేష్ బదులిస్తూ నాగరేఖతో తనకు విడాకులు అయ్యాయని ఆమెకు నాకు సంబంధం లేదని వాపోయాడు... విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది కొత్తపల్లి నాగరేఖ దంపతులకు విడాకులు కాలేదని నిజనిర్ధారణ తెలుసుకొని నోటీసులు అందించేందుకు ప్రయత్నించారు. దీంతో నోటీసులు తీసుకునేందుకు తిరుమలేష్ ససే..మీరా అనడంతో అక్కడే ఉన్న గుడి గోడలపై అంటించాలని మహిళా రైతు భర్త సూచించాడు దీంతో ఆయన ముందే నోటీసులు అంటించి ముట్టినట్లు తెలియజేశారు. అనంతరం షో కాజ్ నోటీస్ పై 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని తెలియజేశారు.

## పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని గ్రూప్ 3 పరీక్షలు ఎలాంటి

# అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**వికారాబాద్, నవంబర్ 13: నవభూమి జిల్లా ప్రతినిధి** పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గ్రూప్–3 పరీక్షలో ఎలాంటి తప్పులకు తావునీయకుండా సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు. బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నవంబర్ 17 , 18 తేదీల్లో నిర్వహించే గ్రూప్–3 పరీక్షలకు సంబంధించి చేపట్టాల్సిన విధులు, జాగ్రత్తలపై ఉన్నతాధికారులతో కలిసి కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,కలెక్టర్ కార్యాలయ సముదాయంలో చీఫ్ సూపరింటెండ్స్, రూట్ ఆఫీసర్స్, బయోమెట్రిక్ అధికారులు, పరిశీలకులు, ఇన్విజిలేటర్ లు శిక్షణ పొందుతున్న అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు, మార్గదర్శకాలను అందించారు.అనంతరం అధికారులు ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ... జిల్లాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–3 పరీక్షలకు 10196 మంది అభ్యర్థులు హాజరు అవుతున్నారన్నారు. పరీక్షల నిర్వహణకు 31 కేంద్రాలను గుర్తించగా అందులో వికారాబాద్ మండలంలో 14, తాండూర్ లో 11, పరిగిలో 5 అదేవిధంగా పూడూరు మండలంలో 1 కేంద్రంలో పరీక్షలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంతోమంది నిరుద్యోగ యువత దీర్ఘకాలంగా పరీక్షలకు సిద్ధమవుతున్నారని, ఇలాంటి కీలకమైన పరీక్షను సవాల్ గా తీసుకొని అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు ఎలాంటి తప్పిదాలు చేసిన తీవ్రమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. ఇప్పటికే పరీక్షా విధులకు కేటాయించిన అధికారులకు ఎలాంటి మినహాయింపు ఉండదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు తీసుకురాకుండా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రాల్లోకి పంపించాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పూర్తి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా అభ్యర్థులను తనిఖీ చేసే క్రమంలో కచ్చితంగా మహిళా సిబ్బంది, మహిళా పోలీసులు ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి గంట ముందే రావడానికి సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు. గ్రూప్–3 పరీక్షలు నవంబర్ 17న రెండు విడతలుగా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 10 గంటల నుండి 12–30 వరకు అదేవిధంగా రెండవ విడత మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5–30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18వ తేదిన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12–30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి గంట ముందుగానే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేలాగా ప్రణాళికతో ఉండాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్,శిక్షణ కార్యక్రమంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీజినల్ కోఆర్డినేటర్లు అరవింద్ రెడ్డి, నరేంద్రబాబు, డి.ఎస్.పి జానయ్య ,హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నేహమత్ అలీ లు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ద్వితీయ విజేతగా నిలిచిన వీపనగండ్ల ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ జట్టు




**వీపనగండ్ల నవంబర్ 14 నవభూమి** పాన్ గల్ మండలం చింతకుంట గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో లీగ్ మ్యాచ్ ల పోటీల నుండి అద్భుతమైన ప్రతిభతో వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి 30 వేల రూపాయల నగదు తో పాటు షీల్డ్ కైవసం చేసుకున్నారు. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో తాడిపత్రి జట్టు మొదటి బహుమతి కైవసం చేసుకుంది, అలాగే తాడిపత్రి చెట్టుతో తలపడి ద్వితీయ స్థానం సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ మాట్లాడుతూ,,, మా క్రీడాకారులు ప్రారంభం మ్యాచ్ నుండి అద్భుతంగా ఆడుతూ సమిష్టి కృషితో ఈ విజయం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ , మహేష్, శ్రీకాంత్, మహేష్, వీరబాబు, నరేష్, శివ, రామకృష్ణ, శివ, శ్రీకాంత్, క్రీడాకారులు గెలుపు సంబరాలు చేసుకున్నారు.

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థుల కు విజ్ఞాన సదస్సు

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జితేందర్




**మెదక్ నవభూమి ప్రతినిధి:** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా జాతీయ న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జితేందర్ బుధవారం విద్యార్థుల కు విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ సూచనల మేరకు గౌరవ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చెర్పర్సన్, మెదక్ శ్రీమతి లక్ష్మి శారద సూచనల మేరకు చిల్డ్రన్ డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పిల్లల మానసిక స్థితి మరియు ఎదుగుదల గురించి, మానసిక ఒత్తిడి, పిల్లలపై ఒత్తిడి వల్ల కలిగే సమస్యలు, మనసిక సమస్యలు, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, చిన్న పిల్లలపై లైంగిక నేరాలు, సెల్ ఫోన్లు అతిగా వాడకూడదు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో రామశర్మ ( లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెదక్ ) పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పొద్దర్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ బస్తీ వ్యవస్థాపకుడు రాజలింగం మృతి తీరని లోటు

**కుత్బుల్లాపూర్ - నవంబర్ 13: (నవభూమి ప్రతినిధి)** శ్రీనివాస్ నగర్ బస్తి వ్యవస్థాపకులు డి రాజలింగం మరణం ప్రజలకు తీరని లోటు కాంగ్రెస్ నాయకులు టిసిఎస్ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్ బస్తీ వ్యవస్థాపకులు డి రాజలింగం గౌడ్ 75 గుండెపోటుతో అకాల మరణం చెందినారు గత 40 సంవత్సరాల నుండి శ్రీనివాస్ నగర్ మీసేవ ప్రాంతంలో నివసిస్తూ ప్రజల అవసరాలను అభివృద్ధిలో భాగస్వాములై అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు

# నాలుగు గంటల పాటు శ్రమించి ప్రాణాలు కాపాడిన ఎస్సై సతీష్

- ఎదురెదురుగా రెండు లారీల ఢీ
- లారీ క్యాబిన్లో ఇరుక్కుని డ్రైవర్ల ఆర్తనాదాలు
- నాలుగు గంటల పాటు శ్రమించిన ఎస్సై సతీష్
- గ్యాస్ కట్టర్, జెసిబి సహాయంతో రెస్క్యూ
- ఎట్టకేలకు దక్కిన డ్రైవర్ల ప్రాణాలు
- ఎస్సై సతీష్ బృందంపై అభినందనలు వెల్లువ... పలువురి ప్రశంసలు.
- క్షతగాత్రుల ఆర్తనాదాలు విని చలించి పోయిన కురవి ఎస్సై సతీష్
- ఎట్టకేలకు రెండు ప్రాణాలను కాపాడిన కురవి పోలీసులు







**కురవి నవంబర్ 13 నవభూమి:** ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొని ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ఘటన కురివి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటియతండ స్టేజి వద్ద మంగళవారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో రెండు లారీలు భాగాలు ఒకదానిలో ఒకటి ఇరుక్కుపోవడంతో అందులో ఉన్న డ్రైవర్లు వాటి వారి శరీర భాగాలు లారీ క్యాబిన్లో ఇనుప రాడ్ల మధ్య ఇరుక్కుపోయి క్షతగాత్రుల ఆర్తనాదాలు

కంటతడి పెట్టించాయి జరిగిన ఘటనను తెలుసుకున్న కురవి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంధ్రాతి సతీష్ క్షణంలా వ్యవధిలో ఘటనా స్థలంలో చేరుకొని డ్రైవర్లు కాపాడాలని వారి ఆర్తనాధాలను విన్న ఎస్ఐ చలించిపయాడు .. తక్షణమే తానే రంగంలోకి దిగి రెస్క్యూ ను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న గ్రామాల్లో తన సొంత ఖర్చులను పెట్టి జెసిబిలను పిలిపించారు గ్యాస్ కట్టర్ ద్వారా ఇనుప రాడ్లం తొలగిస్తే ప్రమాదవశాత్తు డీజిల్ ట్యాంకు పగిలి మంటలు చెలరేగే ప్రమాదం ఉందని భావించి తక్షణ వేరే మార్గం ద్వారా అక్కడే స్థానికులు ఈశ్వర్ సహాయంతో భారీ క్రేన్లను పిలిపించి సహాయ పనులు చేశారు., దీంతో అక్కడే కిలోమీటర్ల మేర రోడ్డుపై ట్రాఫిక్ ఏర్పడి తన సిబ్బందితో చక చక పనులు ముగించాడు. ఎముకలు కొరికే చలిలో చెమటలు పుట్టేలా నాలుగు గంటల పాటు శ్రమించిన ఎస్సై సతీష్ ఎట్టకేలకు వారి ప్రాణాలను కాపాడి క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా స్థానిక



జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆ క్షణంలో ఎస్సై సతీష్ చొరవ తీసుకోకపోతే లారీ డ్రైవర్ల ప్రాణాలు క్షణాల్లో గాల్లో కలిసిపోయేవి ఈ ఘటన పలువురిని కళ్ళు తెరిపించాయి. వారు బ్రతికారనే సంతోషం అక్కడే ఉన్న వారి కండ్లలో సంతోషం వెల్లువిరి సాయి... పోయాయనుకున్న తమ..ప్రాణాలను పొదివి పట్టి కాపాడి ప్రాణబిక్ష పెట్టిన కురవి ఎస్ఐ సతీష్ కు, పోలీస్ సిబ్బందికి చేతులు జోడించి మొక్కడం జరిగింది. రెస్క్యూ ఆపరేషన్ అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేసిన కురవి ఎస్ఐ గంధ్రాతి సతీష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ హరిబాబు, రమేష్ స్థానికులు ఈశ్వర్ పలువురు ఉన్నారు.

# సనాతన ధర్మం జోలికి వస్తే సహించేది లేదు

- తెలంగాణలో నన్ను ఆపే మగాడు ఇంకా పుట్టలేదు.మహిళ అఘోరీ సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణలో శివ తాండవం జరుగబోతుందని, ఆడపిల్ల మీద చేయి వేసిన వాడి మర్మాంగాలు కోసేస్తానన్న అఘోరీ



**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణకు అఘోరీ తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీకి చేరుకుంది.ఇటీవల ధ్వంస మైన నవగ్రహ విగ్రహాలను సందర్శించింది.

అఘోరీని చూడడానికి జనాలు పెద్ద ఎత్తున చేరుకున్నారు.జనాలను కంట్రోల్ చేసేందుకు పోలీస్ లు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. హిందూ ధర్మం రక్షణ కోసం పోరాడుతుంటే తనను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని అఘోరీ మండిపడ్డారు.హిందూ దేవాలయాలు,ఆడపిల్లలపై అఘాయిత్యాలకు నిరసనగా తాను ఆత్మాహుతి చేసుకుంటా అని మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది.శివ తాండవం చేస్తానంటూ ఇటీవల ఆర్టీవీతో అఘోరీ మాట్లాడింది.సనాతన ధర్మం జోలికి వస్తే తాను సహించను అని తెలిపింది.ఎక్కడ ఆడపిల్ల కి అన్యాయం జరిగితే అక్కడ తానుంటా అని పేర్కొంది.అంతేకాకుండా తెలంగాణలో తనను అపే మగాడు ఇంకా పుట్ట లేదని సంచలన వ్యాఖ్యలు చేసింది.తెలంగాణలో శివ తాండవం జరుగబోతుందని ఆడపిల్ల మీద చేయి వేసిన వాడి మర్మాంగాలు కోసేస్తా అని అఘోరీ పేర్కొంది.తెలంగాణలో ఆలయాలు ధ్వంసం అవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుంది అని మండిపడింది. మరోవైపు పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మం కోసం పోరాడుతున్నారని, అయితే ఆయన నుంచి తనకు ఎటువంటి సందేశం ఇంకా అందలేదని అఘోరీ చెప్పుకొచ్చింది.దీంతో ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇదిలా ఉండగా మరోవైపు ఆమె ఓ వీడియో రిలీజ్ చేసింది. బెల్లంపల్లి లో నిర్వహించే లక్ష దీపాల మహొత్సవానికి తరలిరండి అని ఆ వీడియోలో పేర్కొంది.సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలిపింది.స్త్రీలపై దాడులను ఆపే శక్తి మన దగ్గర ఉందని చెప్పుకొచ్చింది.గో హత్యలను నివారించేందుకు ప్రతి ఒక్కరం పోరాడుదాం అని పేర్కొంది.

## విధినిర్వహణలో మరణించిన ఏఎస్ఐ గులాం మక్సూద్ హైమద్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నవభూమి న్యూస్-** అసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గులాం మక్సుద్ హైమద్ గుండెపోటుతో 14 అక్టోబర్ 2024 న మరణించారు. మరణించిన ఏఎస్ఐ గులాం మక్సుద్ హైమద్ కుటుంబానికి ఈ రోజు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ ఐపిఎస్ తన కార్యాలయంలో 2,13,185/- (రెండు లక్షల పదమూడు వేల నూట ఎనభై ఐదు) రూపాయల విలువచేసే పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరపున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అదేవిధంగా కుటుంబంలో అర్హత గల వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని ఎస్పీ గారు హైమద్ కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు. అదేవిధంగా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అంజన్న, జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్చార్జి జాపర్ హైమద్ భార్య , కుమారుడు పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి నవంబర్ 13 (నవభూమి):** భీమారం కేంద్రంలో రైతు వేదిక వద్ద ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి మరియు కలెక్టర్ దీపక్ కుమార్, మండల ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు భూక్య లక్ష్మణ్, జర్పుల రాజ్ కుమార్, కొత్త సత్తిరెడ్డి, వేల్పుల శ్రీనివాస్, ఐకెపి మహిళలు, రైతులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులపై సర్వే ఒత్తిడి తగ్గించాలి: టిపిటిఎఫ్ వినతి



**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మహబూబాబాద్ మండల శాఖ, నవంబర్ 9న ప్రారంభమైన సమగ్ర సర్వేలో ఉపాధ్యాయులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, స్వేచ్ఛగా సర్వేను పూర్తి చేసేలా చూడాలని కోరుతూ, మహబూబాబాద్ ఎంపీడీవోకి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సర్వే పూర్తి చేయడానికి కష్టపడి పనిచేస్తున్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు ఎన్యుమరేటర్లను రోజుకు 15 నుంచి 20 కుటుంబాలను సర్వే చేయమని ఒత్తిడి చేస్తున్నారు. ఒక్కో కుటుంబానికి సగటు 30 నిమిషాలు పట్టడం వల్ల మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు గరిష్టంగా 8 కుటుంబాలకే సర్వే చేయడం సాధ్యమవుతోంది. సెలవు దినాలతో కలిపి రోజుకు సగటున 10 కుటుంబాలను సర్వే చేసినా, 10 రోజుల్లో 100 కుటుంబాలు మాత్రమే పూర్తి చేయగలుగుతారు. అందువల్ల 100 కంటే ఎక్కువ కుటుంబాలు కేటాయించిన వారిని తగిన సాయం చేయడం, లేదా కుటుంబాల సంఖ్యను తగ్గించడం, లేదా గడువును పొడిగించాల్సిన అవసరం ఉంది అని ఆయన పేర్కొన్నారు.

ప్రతీ రోజు పూర్తి చేసిన సర్వే ఫారాలను అదే రోజు సమర్పించమని శిక్షణ సమయంలో చెప్పకపోయినా, ఇప్పుడు దాన్ని కోరుతుండటం వల్ల తప్పిదాలు జరిగే అవకాశం ఉందని ఉపేందర్ చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా టార్గెట్‌లు పెట్టడం, ప్రతీ రోజు ఫారాలు తీసుకురమ్మనడం వల్ల తప్పులు జరిగే ప్రమాదం ఉంది. అలా జరిగితే తిరిగి దానికి ఎన్యుమరేటర్లే బాధ్యత వహించాల్సి వస్తుంది. అందువల్ల ఈ పద్ధతులను నిలిపివేసి, సర్వే పూర్తిచేయడానికి ఎన్యుమరేటర్లకు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛా వాతావరణం కల్పించాలి అని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఘనపురం బిక్షపతి, సీనియర్ నాయకులు బానోత్ రవీందర్, కడారి మల్లికార్జున్ పాల్గొన్నారు.

## కందికొండ జాతరకు భక్తులు భారీగా తరలి రావాలి.

- ముగిసిన పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి వీరభద్రం
- భక్తులు గతం కంటే ఎక్కువగా తరలి రావాలి
- భక్తుల కొరకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడి







**కురవి నవంబర్ 13 నవభూమి:** కందగిరి జాతరకు భక్తులు గతం కంటే ఎక్కువగా తరలిరావాలని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం పిలుపునిచ్చారు. కందికొండ గుట్ట వద్ద ముగిసిన పనులను బుధవారం ఆయన కార్యకర్తలతో పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తయ్యాయని అదేవిధంగా రక్షణ చర్యలతో పాటు వైద్య సదుపాయాలు సైతం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కందికోండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ లచ్చిరాం నాయక్,మహబుబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి,సీరోలు మండల నాయకులు మలిశెట్టి వేణు,చిప్పరపల్లి వెంకన్న,కందికోండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దువ్వ సైదులు,అయ్యగారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోంగల జనార్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జక్కుల నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓసుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 13,(నవ భూమి ప్రతినిధి):-**కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణ కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఐక్యత పౌండేషన్ సభ్యులు తెలిపారు. నవంబర్ 19 మంగళవారం నుండి 27 బుధవారం వరకుప్రతి రోజుఉదయం 09:00 గం.ల నుండిమధ్యాహ్నం 01:00 వరకు నిర్వహించనున్నట్లు ఐక్యత పౌండేషన్ సభ్యులు తెలిపారు.కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు వెంటనే సర్జరీ చేస్తారని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరి తమ నెంబర్ తీసుకురావాలని ఐక్యత



ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ కల్వకుర్తి రోడ్, ఆమనగల్ నిర్వహించనున్నట్లు తెలిపారు .కల్వకుర్తి నియోజక వర్గ ప్రాంత ప్రజల కోసం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్- చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్నినియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం వారు తెలిపారు.

# అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్ర దినోత్సవం





**కురవి నవంబర్ 13 నవభూమి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం కృషి విజ్ఞానం కేంద్రం మల్యాల వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు మేక వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి పాల్గొని మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు ద్వారా పంట కాలం డిసెంబరు వరకు పూర్తి అవుతుందని దీనిద్వారా గులాబీ రంగు పురుగు నుండి పంటను కాపాడుకోవచ్చు అని తెలిపారు అధిక సాంద్రత పత్తి సాగులో మొక్కల సంఖ్య 20వేల వరకు ఉండి దిగుబడి 12 నుండి 13 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు ఈ విధానం సాగు తర్వాత పత్తిని తొలగించి మొక్కజొన్న పెసర విత్తనాలు మరియు బొబ్బెర సాగు ద్వారా అధిక రాబడి సాధించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురివి మండల వ్యవసాయ అధికారి నరసింహారావు హార్టికల్చర్ ఆఫీసర్ శాంతి ప్రియ కెవికె మల్యాల శాస్త్రవేత్తలు ఎన్ కిషోర్ కుమార్ క్రాంతి కుమారులు, కురవి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు లయ, రాజేశ్వరి తోటి సిబ్బందితో పాటు 68 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లవాగు ప్రాజెక్టులో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి నవంబర్ 13 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలో గొల్లవాగు ప్రాజెక్టులో స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ లు ఉచిత చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత చేప పిల్లల పంపిణీ వలన మత్స్యకారులకు ఉపాధి దొరుకుతుంది అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో పాటు జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, ఎంపీడీవో మధుసూదన్,కాంగ్రెస్ నాయకులు జరుపుల రాజకుమార్, భూక్య లక్ష్మణ్, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం సభ్యులు అన్నవేన సారయ్య, సుంకరి మహేష్, దబ్బెట శంకర్ లు పాల్గొన్నారు.





# రాహుల్ గాంధీ బహిరంగ సభ ఏర్పాట్లలో మోహినొద్దీన్

- నాందేడ్ కాంగ్రెస్ గెలుపు పక్కా
- రాష్ట్ర నాయకులు మోహినొద్దీన్



**నర్సాపూర్ నవభూమి :**జాతీయ కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో గురువారం నాడు నాందేడ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఇందుకు ముఖ్య అతిథిగా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ నుండి ప్రచారానికి వెళ్లిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ నేతృత్వంలో ఎసిసి కార్యదర్శి షబ్బీర్ అలీ, రాష్ట్ర మాజీ పీసీసీ నాయకులు మొహినొద్దీన్ కలిసి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. నాందేడ్ లో ఈ నెల 20 న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సౌత్ కానిస్టేన్సీ అభ్యర్థి మోహన్ అంబాడే తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే



అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేద ప్రజలకు దోహదపడే విదంగా పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. పార్టీ పక్షాన ఎన్నికల మేనిఫెస్టో ను వివరిస్తు ప్రజల నాడిని పసిగడుతూ వెను వెంటనే సమాచారం ను అభ్యర్థి కి చేరవేస్తున్నట్టు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసిసి కార్యదర్శి షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ తో అలాగే భూత్ కమిటీ అధ్యక్షుల సమావేశములో నాందేడ్ ఎంపీ అభ్యర్థి రవీంద్ర వసంతరావు చౌవన్ తొ కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. రాహుల్ గాంధీ రాకతో కచ్చితంగా అభ్యర్థుల గెలుపు కాయమని అయన దిమా వ్యక్తం చేశారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన

**నవభూమి న్యూస్ ఆసిఫాబాద్ 13-11-2024 -** జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మరియు అడిషనల్ ఎస్పీ శ్రీ ప్రభాకర్ రావు గారి పర్యవేక్షణలో కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకులగుడ గ్రామం లో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్.ఐ మహేందర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.

యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి



ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ రూరల్ ఎస్ఐ మహేందర్ మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచందర్, రోహిత్, వెంకటేశ్, చంద్రశేఖర్,రజిత, సంఘవి,గ్రామస్థులు పాల్గొన్నారు.

# వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి కారణమైన కారకులపై చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్ నవభూమి న్యూస్:** సంఘటన జరిగి 15 రోజులైనా ఘటనకు కారణాలు తెలియకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం... SFI,DYFI,KVPS సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన, వాంకిడి ఆశ్రమ బాలికల పాఠశాలలో గత నెల 29 న ఆహారం వికటించి 60 మందికి పైగా విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు...

సంఘటన జరిగి 15 రోజులు గడిచినా ఫుడ్ పాయిజన్ కి కారణం ఏంటో తెలియకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని,వెంటనే ఘటనకు కారణమైన కారకులపై చర్యలు తీసుకోవాలని సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేసి, కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ.. కుమురం భీం జిల్లాలో సంక్షేమ వసతి గృహాలు దయనీయ స్థితిలో నడుస్తున్నాయని, అధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి ప్రధాన కారణం అన్నారు... వాంకిడి ఆశ్రమ పాఠశాలలో పరిమితికి మించి విద్యార్థులతో నడుపుతున్నారని, అరకొర వసతులతో పాఠశాల నడుస్తుందని,సరైన సౌకర్యాలు లేకపోవడం కూడా ఘటనకు ఒక కారణం అని అన్నారు...వెంటనే విచారణ సజావుగా జరిపి కారకూలపై చర్యలు తీసుకోవాలని అన్నారు... %వాఖీ×% జిల్లా కార్యదర్శి చాపిలె సాయిక్రిష్ణ మాట్లాడుతూ కారకులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారిని బదిలీ చేయడం అంటే,వారిని కాపాడటమే అన్నారు... అధికారులు తప్పులు చేస్తే కింది స్థాయి వర్కర్లను



శిక్షించడం ఏంటని అన్నారు. పక్క జిల్లా మంచిర్యాలలో ఒక ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 24 గంటలు గడవకముందే అధికారులను సస్పెండ్ చేసిన ఐటిడిఏ పీవో గారు, కుమురం భీం జిల్లాలో మాత్రం 15 రోజులు గడిచినా చర్యలు శూన్యం అని అన్నారు. వెంటనే విచారణ త్వరితగతిన విచారణ చేపట్టి ఘటనకు కారణమైన కారకులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వసాకె సాయికుమార్, జిల్లా అధ్యక్షులు టికానంద్, జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సాయి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు అయూబ్ ఖాన్, నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.